## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠమ్యడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 64 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00







# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం...

2లో



# సర్కార్ నడవట్లేదు... సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం - మహిళలకు ఉచితబస్సు... మగాళ్లపై ఛార్జీల భారం - బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కేటీఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ

2లో


# గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

- 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు
- తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం

2లో





# నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

- నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు
- సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు
- రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి
- లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం
- బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడి యాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు.

2లో

## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై

# అన్ని పరిస్థితులను ఎదుర్కొంటాం



- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పీసీసీ చీఫ్ మంత్రులు, తదితరులతో సిఎం రేంవత్ భేటీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం

2లో

## 42 శాతం రిజర్వేషన్ల కోసం

# గట్టిగా యత్నించాం



- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50

2లో

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

- బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీని నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది.

2లో

# హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

- సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందో ళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

2లో

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

- బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలుతట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

- దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి
- మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం కోమటిరెడ్డి



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, అక్టోబర్ 9 : రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ

2లో

# హైకోర్టులో స్టే రావడం బాధాకరం

- ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం
- ఉత్తర్వు కాపీలు అందాక తదుపరి కార్యాచరణం
- మంత్రి పొన్నం ప్రభాకర్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరుపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించడం జరిగిందని చెప్పుకొచ్చారు.

2లో

## ఆరు గ్యారంటీల తరహాలోనే

# 42 శాతం డ్రామాలు

- 55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

2లో

# రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

- రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
- బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



న్యూఢిల్లీ, అక్టోబర్ 9 : కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు.

2లో

## స్టే రావడానికి కారణం

# కాంగ్రెస్ ప్రభుత్వం

- మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన

2లో





# సర్కార్ నడవట్లేదు... సర్కస్ నడుపుతున్నారు

మొదటిపేజీ తరువాయి

నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉ ందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## 42 శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

మొదటిపేజీ తరువాయి

శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

### ప్లకార్డులతో నిరసన తెలిపిన ఉద్యోగులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8 : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరసనగా తెలంగాణ సచివాలయంలో ఆగ్రహావేశం వ్యక్తమైంది. సెక్రటేరియట్ ఉ ద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని జస్టిస్ గవాయి జిందాబాద్‘, దళితులపై దాడులు ఆపాలి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. సి.జె.ఐ. బిఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం, చట్ట వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ .. బిఆర్. గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ, సామాజిక సమానత్వం మీద దాడి చేసినట్లే. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని పేర్కొన్నారు. నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు బి.ఆర్. గవాయికి సంఘీభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు పూర్తి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర వ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొంటాం...

మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో– ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుధీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపిందని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు. కనీసం ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ పద్ధతులు , బీసీ సమూహాలపై గుండెపోటును రేకెత్తిస్తున్నాయి.

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

మొదటిపేజీ తరువాయి

రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు.

## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

మొదటిపేజీ తరువాయి

కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల పక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్టాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉ ందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

## హైకోర్టులో స్టే రావడం బాధాకరం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేశామని గుర్తు చేశారు. అనంతరం కేబినెట్ ఆమోదించి.. శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి బీసీ బిల్లును పంపడం జరిగిందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని పొన్నం నిలదీశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం డ్రామాలు

మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచల య్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

# సదాశయ ఫౌండేషన్ సేవలు భేష్..!

**- 17 ఏళ్లుగా విశేష కృషి - అవయవ దానాలపై అసెంబ్లీలో చర్చిస్తా...**

**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**





ఓదెల(ఆకాంక్ష) :గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో గురువారం సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై అవయవ దాతల కుటుంబాలను శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాలుగా అవయవ, శరీర, నేత్ర దానాలపై విశేష కృషి చేస్తూ ఎందరో బాధితుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ప్రశంసించారు.

వైద్య విద్యార్థులకు శరీర దానాల ద్వారా పరిశోధనలకు దోహదం చేస్తూ సంస్థ గొప్ప సామాజిక సేవ చేస్తోందని తెలిపారు. తన తమ్ముడు శైలేందర్ గుండెపోటుతో మృతి చెందినప్పుడు, కుటుంబ సభ్యులను ఒప్పించి ఆయన నేత్రాలను కూడా తాను దానం చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అవయవ దానంతో మరెందరి జీవితాల్లో వెలుగులు పంచుకోవచ్చని అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాగితోజు హరికృష్ణ (బోడకుంట చిన్న స్వామి గారి అల్లుడు) చేసిన అవయవ దానాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులను శాలువాలు కప్పి సత్కరించారు. ఫౌండేషన్ తరపున వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాలను దాతల కుటుంబాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, "తప్పనిసరిగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అవయవ, శరీర, నేత్ర దానాలను ప్రోత్సహించే విధంగా చట్టం చేయడానికి నా వంతు కృషి చేస్తాను. అంత్యక్రియల సమయంలో అవయవ దానాన్ని సులభతరం చేసే విధానాలపై చర్చిస్తాను. ప్రత్యేక నేత్ర సేకరణ టెక్నీషియన్ల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను. ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగైన ప్రోత్సాహకాలు తెలంగాణలో ఇవ్వాలని ముఖ్యమంత్రితో చర్చిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు డాక్టర్ అరుణ, డాక్టర్ శశికాంత్ కిరాగి, డాక్టర్ రణధీర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి. శ్యామ్ సుందర్, ఎల్‌వీపీ ఐ బ్యాంక్ మేనేజర్ కిషన్ రెడ్డి, వాసన్ ఐ బ్యాంక్ మేనేజర్ అరవింద్ కుమార్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, లయన్ త్రివేది, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, చంద్రమౌళి, వాసు, నరహరి, పృథ్వీరాజ్, కనకయ్య, వేణు, రాజు, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు నారమల్ల రజిత ఎంపిక



మంథని (ఆకాంక్ష) : మంథని మండలం ఎక్లాపూర్ %గ్రామ% పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని నారమల్ల రజిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి తెలిపారు. 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో 46 - 48 కేజీల అమ్మాయిల విభాగంలో రజిత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి పోటీలలో బంగారు పథకం సాధించి హనుమకొండలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల పిడి డాక్టర్ రవి దొమ్మటి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న నారమల్ల రజితను ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ లు అభినందించారు.

# జిల్లా లో 378 మెట్రిక్ టన్నుల యూరియా ఉంది

**- జిల్లాలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలి.**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్**



బాపట్ల, (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 9 : జిల్లాలో యూరియా కొరత లేదన్నా సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని,జిల్లాలో 378 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని రైతులు వచ్చి యూరియా తీసుకొనివేళ్ళవచ్చునని జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ కేంద్రాల 21 ద్వారా 256 మెట్రిక్ టన్నుల యూరియా ను 2712 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 378 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 17వ తేదీ లోగా బాణాసంచా షాపుల అనుమతులకు దరఖాస్తులు



గుంటూరు, (ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 9 : దీపావళి పండగకు బాణాసంచా విక్రయించు షాపుల అనుమతులకు ఈ నెల 7వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా తాత్కాలిక షాపులు పెట్టుకొనుటకు అనువైన ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. దుకాణాల ఏర్పాటుకు 17వ తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించాలని, అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**మార్గదర్శకాలు పాటించాలి**

దీపావళి పండుగ సందర్భంగా విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. భారత ప్రభుత్వ సంస్థ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ప్లోజివ్స్, పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోజివ్స్ పేఫ్టీ ఆర్గనైజేషన్ (నాగ్పూర్) దీపావళి పండుగ సందర్భముగా బాణాసంచా కాల్పు విషయమై ఈ క్రింది మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**చేయదగినవి**

1. లైసెన్స్కలిగి ఉన్న విశ్వసనీయ అమ్మకందారుల నుండి బాణసంచా కొనుగోలు చేయాలి
2. బాణసంచా వినియోగాన్ని ఎల్లప్పుడూ పెద్దలు పర్యవేక్షించాలి
3. బాణసంచాపై ముద్రించవబడిన భద్రతా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలి
4. బాణసంచా కాల్చడానికి కొవ్వొత్తి లేదా అగర్బత్తిని వాడవలెను
5. ప్రారంభ మంటలను ఆర్పడానికి ఎల్లప్పుడూ ఒక బకెట్ నీటిని అందుబాటులో ఉంచండి
6. ఏరియల్ బాణసంచాను సురక్షిత ల్యాండింగ్ జోన్లో ఉపయోగించాలి
7. బాణసంచాను నీటిలో నానబెట్టి వాటిని సరిగ్గా పారవేయండి.

**చేయకూడనివి**

1. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెదజల్లే బాణాసంచా పేల్చవద్దు
2. బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దు. వాటిని క్రింద పెట్టి, ఆపై వాటిని మండించి, దూరంగా నడవండి
3. బాణసంచా కాల్చడానికి ఏదైనా కంటైనర్లో పెట్టవద్దు
4. ఏదైనా పనిచేయని బాణాసంచాను విడిచిపెట్టవలెను
5. బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళే పథంలో అంతరాయం కలిగించే కట్టడముల ప్రవేశం, కిటికీలు దగ్గర ఎప్పుడూ ఏరియల్ (ఓవర్ హెడ్ అడ్డంకులు చెట్లు, ఆకులు, తీగ మొదలైనవి) బాణసంచా కాల్చవద్దు. భవనం/ఇండ్లు, కిటికీల వద్ద ఇతర బాణసంచా కాల్చకండి. ఓపెన్ గ్యారేజ్ డోర్/ విండో ఏరియల్ బాణసంచాను లోపలకు ఎగరడానికి అవకాశం ఇస్తుంది
6. ఇంటి లోపల ఎప్పుడూ బాణసంచా ఉపయోగించవద్దు
7. బహిరంగ మార్గంలో కాకుండా ఆరుబయట బాణాసంచా ఉపయోగించండి
8. ఎప్పుడూ బాణసంచాతో ప్రయోగాలు చేయవద్దు లేదా స్వంతంగా బాణసంచా తయారు చేయవద్దు
9. వెలగని బాణసంచాని మళ్లీ వెలిగించవద్దు (15 నుండి 20 నిమిషాలు వేచి ఉండి), ఆపై దానిని ఒక బకెట్ నీటిలో నానబెట్టండి
10. నకిలీ బాణాసంచా ఉపయోగించవద్దు
11. పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దు

ప్రజలు, విక్రయదారులు సురక్షిత చర్యలు తీసుకుని దీపావళిని ఆనందంతో, సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాద పరిస్థితులకు తావివ్వరాదని సూచించారు.

# పర్యటనల పేరుతో అల్లర్లు సృష్టించడమే జగన్ కుట్ర డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 9 : పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేమిటని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం వద్ద నిధులు లేనప్పుడు ఈ విధానం ద్వారా పేద విద్యార్థులకు మేలు చేయాలన్న సంకల్పంతో మన కూటమి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి స్వాగతించకుండా జగన్ అండ్ సైకో బ్యాచి అడ్డుకునే కుట్రల లో భాగంగా జగన్ నర్సీపట్నం పర్యటన అని ఆమె విమర్శించారు. మెడికల్ కాలేజీ లపై జగన్ అండ్ సైకో బ్యాచ్ దుష్ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించడమే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ఒక్కటైనా నిర్మించిందా ఉన్న మెడికల్ కాలేజీ లను పూర్తి చేసిందా పిపిపి విధానం పై ఎందుకు రాజకీయ రాద్ధాంతం మెడికల్ కాలేజీ లను అభివృద్ధి చేసి విద్యార్థుల కోసం మెడికల్ సీట్లను పెంచాలన్న మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పానికి జగన్ సైకో బ్యాచ్ అడ్డుపడుతుందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. పిపిపి విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు ప్రైవేటు కోటాలో మరో నూట పది సీట్లు ఇలా ఏడాదికి 220 సీట్లు ఒక్కొక్క కాలేజీలో పెరుగుతాయి ఎందుకు ఆ ప్రయత్నాలను ముందుకు వెళ్ళనీయకుండా జగన్ బ్యాచ్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. గత ఐదేళ్లు మెడికల్ కాలేజీలకు ఒక్క రూపాయి కూడా జగన్ ఖర్చు పెట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేటు కోటకు 50 శాతం సీట్లు కేటాయిస్తూ గత వైసిపి ప్రభుత్వం జీవో విడుదల చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు మాత్రమే గత ఐదేళ్లు ఖర్చు చేసి కాలేజీలను అరకొరగా నిర్మాణాలు చేపట్టి న ఘనత మీది కాదా అని ఆమె విమర్శించారు. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు గారి ఆలోచనల నేపథ్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో పిపిపి విధానంలో నేడు ఏపీలో 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మరో పజ్జేనిమిది ప్రైవేట్ మెడికల్ కాలేజీలు సమతూకంగా ఉండేందుకు హైబ్రిడ్ విధానం అమలుపరుస్తున్నారని ఆమె వివరించారు. కర్ణాటకలో 12 మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో నిర్మిస్తున్నది మీకు కనిపించడం లేదా అన్నారు. గత చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్ ను పిపిపి విధానంలో నిర్మించి 37 ఏళ్లు తర్వాత తిరిగి ప్రభుత్వం పరమైంది చూడలేదా అన్నారు. అదేవిధంగా గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా... విశాఖ స్టీల్ భూములను ప్రైవేటు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా... జగన్ విధ్వంస పాలన వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసి మెడికల్ కాలేజీలకు ఖర్చు చేయకుండా సంక్షేమ పథకాల పేరుతో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని ఆమె విమర్శించారు. 1995 2004లో చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ప్రతి రెవెన్యూ డివిజన్లో ఒక ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించి నాలాంటి యువ డాక్టర్లను ముందుకు తీసుకువచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో మొత్తం 28 మెడికల్ కాలేజీలు స్థాపించిన ఘనత మన తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె వివరించారు. మెడికల్ కాలేజీలు అంటే భవనాలు కాదని అన్ని రంగులతో సాంకేతికత ఉండే విధంగా టెక్నికల్ పరికరాలతో సంపూర్ణంగా సిబ్బందితో వైద్యులతో ప్రజల వైద్య సేవలకు విద్యార్థుల చదువులకు దేవాలయాలు గా ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు సంకల్పమని ఆ సంకల్పాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు మనం ప్రతి ఒక్కరం సహకరించాలని జగన్ దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని డాక్టర్ లక్ష్మీ హేతువు పలికారు. ఇప్పటికైనా మెడికల్ కాలేజీల పై రాజకీయ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.


# నూతన పంచాయతీ కార్యదర్శి నీ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

సింగరాయకొండ (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 9 : సింగరాయకొండ మండలం, ములగుంటపాడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఈ రోజు నూతనంగా బాధ్యతలు చేపట్టిన హనుమంతరావు గారినీ మర్యాదపూర్వకంగా కలిసిన సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్ గారు. మూలుగుంటపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించి, ఎల్లప్పుడూ ప్రజలుకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రాజేష్ కోరడం జరిగినది. హనుమంతరావు గారు మాట్లాడుతూ మూలగుంటపాడు పంచాయతీ అభివృద్ధి చేయటం లో నా వంతు కృషి చేసి, పంచాయతీ శాఖ మంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారికి, మరియు కొండపి నియోజకవర్గం హ్యాట్రిక్ఎమ్మెల్యే మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా వీర ఆంజనేయ స్వామి గారికి, మారిటైం బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య గారికి, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా నా పనితీరు ఉంటుంది అని కార్యదర్శి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, మరియు జన సైనికులు పాల్గొనడం జరిగినది.



## రఘునాథపల్లి మండలంలోని ప్రతి గ్రామం లో బీజేపీ జెండా ఎగరాలి - ఉడుత రంజిత్ యాదవ్

జనగాం, రఘునాథపల్లి, అక్టోబర్ 9(ఆకాంక్ష న్యూస్) : రఘునాథపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు హాజరైనారు. ఉడుత రంజిత్ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని జెడ్పిటిసి మరియు ప్రతి ఒక్క ఎంపిటిసి స్థానం గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలనీ, నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని ప్రతి గడప గడపకు చేరే విధంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ాదీజ% మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, సీనియర్ నాయకులు మరకాల, వెంకటరెడ్డి, కల్పగురి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, వల్లపు తిరుమల ప్రసాద్, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, లెక్కల దామోదర్ రెడ్డి, కొమురవెల్లి,చందర్ నాయక్, రామచంద్రం, హుస్సేన్, బూత్ అధ్యక్షులు, గణేష్, శ్రీనివాస్, ప్రవీణ్, ఆంజనేయులు, సుధాకర్, సతీష్, నరేష్, ఓరుగంటి హరీష్,



## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లి సాల టిడిపి నాయకులు

కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 9: (ఆకాంక్ష న్యూస్): జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశుల ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మల్లి సాల క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పల్లికొండ భద్రం, కానవరెడ్డి రామకృష్ణ, సియాధుల పెద్దకాపు, ఇంజరపు దుర్గ బాబు, గుమ్మల్ల అనంతలక్ష్మి, ముత్తా రాజబాబు, ఇంజిరపు రాజు, గాలింకల భీమరాజు, కానవరెడ్డి శ్రీను, మిరియాల సత్యనారాయణ, ఐతు మహాలక్ష్మి, సర్వసిద్ధి రాము, చాట్రాది జగ్గారావు, గంజేటి మూలాస్వామి, నరమాల నాగు, చందక రమేష్, గీసాల సతీష్,ఐతు నాగు, చీకట్ల శ్రీను, బొమ్మిడి చక్కర్రావు, జనసేన నాయకులు చింతా సురేష్ కుమార్, జాజుల ఫణీ బాబు, ఐతురాజు, సర్వసిద్ధి దుర్గ, కొండీపూడి రమణ, బండారు చిన్ని, కొండిపూడి పద్దరాజు తదితరులు పాల్గొన్నారు





## మాగల్లు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధి లో జి.యస్.టి. నూతన విధానం పై ప్రజలకు అవగాహన కల్పించిన . సి హెచ్ ఓ వర్షిని

మాగల్లు,(ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 09 : నందిగామ మండలం మాగల్లు గ్రామం లో గురువారం రోజున ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సి హెచ్ ఓ వర్షిని ఆధ్వర్యం లో ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో కలిసి వైద్యసేవల పై జి.యస్.టి. తగ్గింపు,జి.యస్.టి.నూతన విధానం పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ వర్షిని, ఏఎన్ఎం నరేంద్ర పాపాయి, ఆశా వర్కర్లు సుజాత, అనిత, సుభద్ర, ఆదిలక్ష్మి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలపై విస్తృత తనిఖీలు

### - రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో బాణాసంచా మృతదేహాల పరిశీలన
### - మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం
### - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, (ఆకాంక్ష న్యూస్):- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణాసంచా కేంద్రంలో జరిగిన అగ్ని పమాదంలో మృతి చెందిన వారి పార్థివ దేహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు. బాణా సంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరుకు పోవడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణాసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించామన్నారు. బాణాసంచా తయారీకి సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ఈ ప్రమాదం జరగడం, ఈ ప్రమాదం లో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాణాసంచా తయారీ కేంద్రం తమ శాఖ పరిధిలోనికి రాకపోనప్పటికి మృతుల కుటుంబాలకు ఎస్ డి ఆర్ ఎఫ్, ఇన్సూరెన్స్, చంద్రన్న భీమా తదితర పథకాలతో ప్రభుత్వపరంగా ఆదుకుంటా మన్నారు. దీపావళి సందర్భంగా బాణాసంచా తయారీ కేంద్రాల యజమానులు అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు, విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. మంత్రి సుభాష్ వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభం.. జ్యోతుల నవీన్



జగ్గంపేట అక్టోబర్ 9, (ఆకాంక్ష న్యూస్): జగ్గంపేట పట్టణంలో అతి త్వరలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తెలిపారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు గోకవరం రోడ్డులో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను ఆపేసిన అసమర్ధ చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన 24 గంట ల్లోనే చరిత్రలో నిలిచిపోయేలా 5 ఫైళ్లపై సంతకాలు చేశారని, అందులో అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం ఫైల్‌పై సంతకం చేయటం హర్షణీయమన్నారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా టిడిపి నాయకుల, దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ ప్రతి సోమవారం ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని అన్నారు. అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి తొందరలోనే ప్రారంభించి ప్రతిరోజు మూడు పూటలా పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందిస్తామని నవీన్ తెలియజేశారు. అనంతరం వీరమ్మ చెరువుకు వెళ్లే కాలువ కు సంబంధించిన ఏలేశ్వరం రోడ్ లోని కల్వర్టును నవీన్ పరిశీలించి ఆటో కార్మికులకు స్లాబ్ నిర్మాణం చేసి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పిలా మహేష్, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, అల్లు అంజిబాబు, కుంచె శ్రీను, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, .తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాలు పంపిణీ





కారంపూడి,(ఆకాంక్ష న్యూస్) :పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(%బయి%) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగినది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, మద్దు హైమావతి,బొగ్గారపు పార్వతి, ఊటుకూరి వెంకాయమ్మ, పాల్గొన్నారు





## స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ కు పట్టం కడతారు

### - బిమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 9(ఆకాంక్ష న్యూస్) :పాలకుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంను మాజీ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ఇరవై రెండు నెలల పాలనలో బాకీ కార్డులను విడుదల చేశారు.స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ దే విజయంమని,పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని స్థానాలలో బిఆర్ఎస్ గెలవబోతుంది.రాష్ట్రంలో బిఆర్ఎస్ గాలి వీస్తుంది.కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారు.మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదు.మహిళలకు కళ్యాణ లక్ష్మీ పథకంతో తులం బంగారం బాకీ ఉన్నారు.దివ్యంగులకు ఆరు వేల పెన్షన్ బాకీ ఉన్నారు. దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ,ప్రజలు వాస్తవం తెలుసుకున్నారని ,స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోవడం ఖాయమని చెప్పారు. కష్టపడ్డ కార్యకర్తలను ఎప్పటికీ మరువమని, కార్యకర్తలే పార్టీకి మూలమని అందరూ కలిసికట్టుగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలని సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు గారు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.



## హసన్ బాధలో తగ్గిన జి ఎస్ టి , ప్రయోజనాలపై అవగాహన

రామచంద్రపురం,(ఆకాంక్ష న్యూస్): మండల పరిధిలోని హసన్ బాద లో గురువారం ఆత్మ నిర్భల్ భారత్ మండల కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మ నిర్భల్ భారత్, తగ్గిన జీఎస్ టి 2.0 సంస్కరణలు,వాటి ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యాజమాన్యం,ఇతర వ్యాపారస్తులు,ఎల్.ఐ.సి ఆరోగ్య బీమా ఏజెంట్స్, పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ ఆరోగ్యం జీవితం కోసం సూపర్ ఆదాగా ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేలా ప్రధాని మోదీ కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగంలో జీఎస్టిని తగ్గించి మరింత సులభతరం చేసిందని, అందులో భాగంగా ఆరోగ్యానికి సంబంధించి సాధారణ మందులు,వైద్య పరీక్ష పరికరాలపైన,ఆక్సిజన్ పైనా,కంటి సంరక్షణపైన, డయాబెటిక్ ఫుడ్, డ్రై ఫ్రూట్స్ పైనా జీఎస్టీనీ 5శాతంకు తగ్గించి,33 రకాల ప్రాణ రక్షక మందులపైనా,ఆరోగ్య జీవిత భీమాలపై జీఎస్టీనీ పూర్తిగా తీసేవేయడంతో ఆరోగ్య రంగంలో ప్రజలందరికీ మేలు కలిగేలా వైద్య ఖర్చులు తగ్గాయని సర్పంచ్ పేర్కొన్నారు.జీఎస్టీ 2.0సంస్కరణలు ప్రతీ కుటుంబానికి ఆరోగ్యం భద్రత ఆదా అనే మూడు లాభాలు తెస్తున్నా యని అదేవిధంగా ఆయుర్వేదం మందులు హోమియోపతి,హెర్బల్ ఉత్పత్తులు,పంచకర్మ చికిత్సలపైనాజీఎస్టీనీ తగ్గించారని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అందరూ కలిసి ఆత్మ నిర్భల్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేసి,గ్రామస్థులకు అవగాహనకల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్



**- జివో ఇస్తే నిలవదని తెలిసీ స్థానిక ఎన్నికల స్టంట్**
**- 42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్టబద్ధత వస్తుందో తెలియదా**
**- ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి**
**- మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు.బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న రేవంత్ రెడ్డి జీవో ఎందుకు ఇచ్చారు. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని జీఓ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీలు ఏం చేస్తారు లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లని జీవో ఇచ్చిందని ఆరోపించారు. 1992లో తమిళనాడు సీఎం జయలలిత, ఎమ్మెల్యేలను ఢిల్లీ తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం భీష్మించి కూర్చోవడంతో కేంద్రం దిగివచ్చి రాజ్యాంగ సవరణ చేయడం వల్ల తమిళనాడులో బీసీలకు రిజర్వేషన్లు పెరిగాయని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం రేపే ఢిల్లీ వెళ్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.ఎన్నికలకు తొందర లేదు, రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే నిర్వహించాలన్నారు.చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఢిల్లీకి కదలాలని, రిజర్వేషన్ల అంశం తేలే వరకు హైదరాబాద్ రావద్దని సూచించారు. 56 సార్లు సొంత పనుల కోసం ఢిల్లీ వెళ్లిన సీఎం బీసీల కోసం ఒక్కసారి ఢిల్లీ వెళ్లి పోరాడాలని సూచించారు. రాహుల్ గాంధీని ఖుషీ చేసేందుకు, పదవులు కాపాడుకునేందుకు కాంగ్రెస్ నేతలు స్టంట్ చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.రాష్ట్రపతిని కలవకుండానే ఢిల్లీలో ధర్నా చేసి హంగామా చేశారని ఆరోపించారు.చట్టం ప్రక్రియ పూర్తి కాకముందే జీవోఎలా తెస్తారని ప్రశ్నించారు.బీహార్‌లో ఓటర్లను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బీసీలను బలి పెట్టి రోడ్లపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. స్టే వస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తూ వచ్చారు.హైకోర్టులో కేసు వేసింది కాంగ్రెస్ నేతలేనని పేర్కొన్నారు. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్ అనేలా కాంగ్రెస్ వ్యవహరించిందని రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం బీసీ రిజర్వేషన్లను ఉపయోగించుకుందని విమర్శించారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీవో తీసుకొచ్చి ఆగం చేశారని మండిపడ్డారు. బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. బీసీల నోట్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన్ను కొట్టిందని,అంబేద్కర్ రాజ్యాంగం తమకు పట్టదు అన్నట్లుగా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని అన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం

**- సిఎం రేవంత్‌తో చర్చించి తదుపరి కార్యాచరణ**
**- మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన క్రమంలో తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

**- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం**
**- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు.నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్ధిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్‌పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం



**- చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు**
**- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించించడంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్ధితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు



**తాజాగా హైకోర్టు స్టేపై ఎంపి మల్లు రవి**

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 : ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు.

పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42? రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

# న్యాయవ్యవస్థలో బిసిలు రావాల్సి ఉంది

**- తమవారు లేకపోవడంతోనే అన్యాయం**
**- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం**
**- మాజీ ఎంపి విహెచ్, ఆది శ్రీనివాస్‌ల ఆవేదన**

(ఆకాంక్ష న్యూస్)





హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ...కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. 'వుయ్ వాంట్ జస్టిస్', 'బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.

# జూబ్లీహిల్స్‌పై బిజెపిలో బొంతు పేరు

**- ఎంపి అర్వింద్ కీలక ప్రతిపాదన**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. ఆయన కోరారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొంతు రామ్మోహన్‌కు ంః÷ఎఖ బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేపై అర్వింద్ స్పందించారు. బీసీలపై సీఎం రేవంత్ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవంతో రేవంత్ ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా బిల్లు ఉంటుందా..? అర్వింద్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థ ఇంచార్జ్ చంద్రశేఖర్ తివారి, ఎ÷–లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి అర్వింద్ వ్యాఖ్యలపై బొంతు స్పందన

**- తాను బిజెపితో టచ్‌లో లేనని స్పష్టీకరణ**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిగా.. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ విషయం తాజాగా.. బొంతు రామ్మోహన్ స్పందించారు. ఎంపీ అర్వింద్ మాటాలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ నుంచి పోటీ చేస్తానన్న ప్రచారం అవాస్తవమని తేల్చిచెప్పారు. బీజేపీలో అంతర్గత చర్చకు, తనకు ఎలాంటి సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నాను.. ఉంటాను అని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును ఎంపీ ధర్మపురి అర్వింద్ బీజేపీ అభ్యర్థిగా ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. బీజేపీ చీఫ్ రామచందర్ రావును ఆయన కోరారు.

# పేదల కట్టడాలపైనే హైడ్రా దృష్టి

**- పెద్దల కట్టడాల జోలికి వెళ్లదా**
**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 9 : హైడ్రా ధనవంతుల కట్టడాలను కూల్చడం లేదని.. కేవలం సామాన్యుల ఇళ్లను కూలుస్తోందని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా కూల్చడం తప్ప ఇప్పటివరకు చేయగలిగింది ఏం లేదన్నారు? అన్ని అనుమతులు తీసుకుని కట్టుకున్న ఇళ్లను కూడా కూలుస్తున్నారని గుర్తు చేశారు. చెరువులు, కుంటలను మొత్తం కబ్జాలు చేస్తున్నారన్నారు.. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వారికి కబ్జా భూములకు సైతం అనుమతిలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కబ్జా ఆక్రమణలు, నిర్మాణాలపై హెచ్ఎండీఏ, రేరాకు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే అంశంపై అసెంబ్లీలో కూడా పలుమార్లు ప్రస్తావించానన్నారు. హైడ్రా కూల్చివేతల పాపం అధికారులదే.. ప్రభుత్వం మమ్మల్ని ఏమీ చేయలేదని ప్రభుత్వ అధికారులు విర్రవీగుతున్నారని మండిపడ్డారు. హైడ్రా తీరు, కబ్జాలతో తాను వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయమని ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తూ హైడ్రా, హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసిలకు నోటీసులు జారీ చేయమని చెప్పారు. విచారణను హైకోర్టు 30 వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.

# తప్పులను కప్పిపచ్చుకునే యత్నం

**- సిఎం రేవంత్‌పై ఎంపీ అర్వింద్ ఫైర్**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 9 : సిఎం రేవంత్ రెడ్డి బీసీ రాజకీయాలను ఉపయోగించి దద్దమ్మ పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒక విధంగా మాటలు చెప్పి, తర్వాత మరో విధంగా ప్రవర్తించడం రేవంత్ రెడ్డికి కొత్త విషయమేమీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# బిసిలను 42శాతం పేరుతో కాంగ్రెస్ మోసం

**- 50ఏళ్లుగా కాంగ్రెస్ బడుగులకు వ్యతిరేకమే**
**- మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్**

(ఆకాంక్ష న్యూస్)

సూర్యాపేట, అక్టోబర్ 9 : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో పరోక్షంగా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. కోర్టులో జీఓ 9 నిలబడదని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం నటించిందన్నారు. ఆర్టికల్ 9 సవరించి పార్లమెంట్‌లో అనుమతి వస్తే తప్పా ఇది సాధ్యం కాదని బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతూనే ఉందన్నారు.

# ఆరోగ్యం



# బీర్ అంటే తెగ లైక్ చేస్తారా.. తల్లి కడుపుతో ఉన్నప్పుడే దీనికి బీజం!

ఎండాకాలం వచ్చిందంటే చాలు బీర్ తాగేవాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. మిగతా సమయాల్లో వారానికి ఒక సారి తాగేటోళు ఎండాకాలంలో రోజూ రెండు బీర్లు అయినా తాగుతుంటారు. మద్యపానం చేసేవాళ్లలో చాలామందికి బీర్ అంటే పిచ్చి ఇష్టం ఉంటుంది. అయితే బీర్ అంటే ఎందుకు అంత ఇష్టం అని అడిగితే దీనికి సమాధానం చెప్పలేరు. జస్ట్ ఇష్టం అంతే అని జవాబిస్తారు. వాస్తవానికి దీని వెనుక పెద్ద కథే ఉంది. బీర్ పట్ల ఇష్టం అనేది సాధారణంగా యుక్తవయస్సులో లేదా వయోజన దశలో మొదలవుతుంది. కానీ కొందరు వ్యక్తులలో ఈ ఇష్టం తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే డెవలప్ అవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. అది టెస్టోస్టెరాన్ తో ముడిపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంలో పురుష లైంగిక హార్మోన్ కు ఎక్కువగా గురికావడం దీనికి ఓ ముఖ్య కారణం అని కూడా చెబుతున్నారు.

చూపుడు వేలు కంటే ఉంగరపు వేలు పొడవుగా ఉన్న పెద్ద మహిళల పిండాల్లో అధిక టెస్టోస్టెరాన్ స్థాయిల సంకేతం కనిపిస్తుంది. ఒక అధ్యయనంలో ఆ వ్యక్తులు దశాబ్దాల తర్వాత కూడా తాగారని తేలింది. మద్యపానం విషయంలో తేడాలు గర్భంలోనే ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. అమెరికన్ జర్నల్ ఆఫ్ హ్యూమన్ బయాలజీలో ప్రచురితమైన అధ్యయన వివరాల ప్రకారం కుడి చేతిలో పొడవాటి ఉంగరపు వేళ్లు ఉన్న పురుషులకు అత్యంత బలమైనది. టెస్టోస్టెరాన్ ఎక్కువగా ఉండటం, పురుష శక్తి ఎక్కువగా ఉండటం వల్ల ఆల్కహాల్ సహనం పెరుగుతుందని, ఫలితంగా మద్యపాన అలవాట్లు పెరుగుతాయని ఓ నిపుణుడు తెలిపారు. పురుషుల కడుపులోని ఎంజైమ్‌లు ఆల్కహాల్ శోషణను 30 శాతం తగ్గించగలవు, అయితే ఆడవాళ్ళు రక్తప్రవాహంలోకి ఎక్కువగా శోషించుకుంటారని తెలిపారు. టెస్టోస్టెరాన్ ఎక్కువగా ఉండటం, పురుష శక్తి ఎక్కువగా ఉండటం వల్ల ఆల్కహాల్ సహనం పెరుగుతుందని ఫలితంగా మద్యపాన అలవాట్లు పెరుగుతాయని తెలిపారు.

## బల్లగుద్ది చెప్తున్నా.. ఇలాంటి టీ మీరు జన్మలో తాగి ఉండరు, ప్రయోజనాలు మాత్రం అదుర్స్, ఎలా చేసుకోవాలంటే?

మీరు ఇప్పటి వరకు చాలా రకాల టీలు తాగి ఉంటారు. సాధారణ టీ, అల్లం టీ, గ్రీన్ టీ, బెల్లం టీ.. ఇలా ఎన్నో రకాల టీలను రుచి చేసి ఉంటారు. కానీ మీరెప్పుడైనా రోజ్ టీ తాగారా?. మీలో చాలా మంది చెప్పే సమాధానం నో. అయితే ఈ టీ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. బ్యూటీ ప్రొడక్ట్స్‌తో వాడే రోజ్‌తో టీ చేసుకొని తాగడం వలన ఆరోగ్యానికి, అందానికి కూడా చాలా మేలు జరుగుతుంది. ఇంతకీ ఈ రోజ్ టీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనే దానితో పాటు.. ఈ టీ వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటి అనేది కూడా తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు: తాజా గులాబీ రేకులు: 1 కప్పు నీరు: 2 కప్పులు తేనె లేదా చక్కెర: రుచికి సరిపడా నిమ్మరసం: కొన్ని చుక్కలు టీ ఆకులు.

తయారీ విధానం: ఈ రోజ్ టీ తయారు చేసుకోవడానికి ముందుగా గులాబీ రేకులను శుభ్రం చేసుకోవాలి. ఇలా చేసుకోవడం వల్ల అందులో ఏమైనా పురుగులు లేదా రసాయనాలు ఉంటే అవి క్లియర్ అయిపోతాయి. ఆ తరువాత ఆ గులాబీ రేకులను ఓ గిన్నెలో తీసుకొని బాగా నీరు పోసుకొని మారగించుకోవాలి. ఒకవేళ మీకు టీ ఆకులు కావాలనుకుంటే.. గులాబీ రేకులతో పాటు టీ ఆకులు కూడా వేసుకొని మరించుకోవచ్చు. అలా మరిగిన తరువాత.. ఆ నీటిని వడగట్టి ఓ గ్లాసులో తీసుకోవాలి. అందులో రుచికి సరిపడా చెక్కెర(కావాలనుకున్న వాళ్ళు తేనె కూడా యాడ్ చేసుకోవచ్చు), కొద్దిగా నిమ్మరసం వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఆ టీని ఆస్వాదించడమే. రుచి



మాత్రం అద్భుతంగా ఉంటుంది. రోజ్ టీ వల్ల కలిగే ప్రయోజనాలు: రోజ్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అలాగే రోజ్ టీ చర్మాన్ని




తేమగా ఉంచడానికి, మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. దీంతో పాటు ఇది ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అలాగే ఒత్తిడిని తగ్గించి, మంచి నిద్ర పట్టే విధంగా సహాయపడుతుంది. రోజ్ టీ రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది, అలాగే మానసిక ఆరోగ్య స్థితిని మెరుగుపరుస్తుంది.

### మిగిలిపోయిన ఇడ్లీతో

## ఈ రొట్టెలు చేసుకోండి



సాధారణంగా ఎక్కువ మంది ఇంట్లో ఉదయాన్నే ఉండే బ్రేక్‌ఫాస్ట్ ఏదైనా ఉందంటే అది ఇడ్లీ. దీనిని సులభంగా చేసుకోవడంతో పాటు ఖర్చు కూడా తక్కువగా ఉండడంతో ఎక్కువగా ఇడ్లీలు చేసుకోవడానికి ఇష్టపడుతుంటారు. ఈ క్రమంలో పిండి మిగిలిపోతే, వాటిని పారేస్తుంటారు. అయితే ఈసారి మీరు ఇడ్లీ చేసుకునేటప్పుడు పిండి మిగిలిపోతే, ఆ పిండితో ఈ విధంగా కొబ్బరి రొట్టెలు తయారు చేసుకోండి. చాలా సులభమైన పద్ధతిలో దీనిని చేసుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా కూడా ఉంటుంది. అయితే దీనిని ఎలా చేసుకోవాలి? కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కొబ్బరి రొట్టె తయారీకి కావాల్సిన పదార్థాలు ఇడ్లీ పిండి – 2 కప్పులు పచ్చి కొబ్బరి – ఒక కప్పు పావు కప్పు బెల్లం సరిపడా నూనె లేదా నెయ్యి

కొబ్బరి రొట్టెలు తయారీ విధానం మిగిలిపోయిన ఇడ్లీ పిండితో రొట్టెలు వేసుకోవడానికి ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో ఇడ్లీ పిండిని వేసుకోవాలి. అలాగే అందులో కొబ్బరి తురుమును కూడా వేసుకొని మెత్తగా కలుపుకోవాలి. అలాగే అందులోనే బెల్లాన్ని కూడా పొడిగా చేసుకొని అందులో వేసుకోవాలి. ఇప్పుడు ఆ పిండిని బెల్లం, కొబ్బరి పొడి, బెల్లం పొడి మొత్తం బాగా కలిసే విధంగా కలుపుకోవాలి. ఇలా కలుపుకున్న మిశ్రమాన్ని ఓ పది నుంచి పదిహేను నిమిషాల పాటు పక్కన ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక చిన్న కడాయి తీసుకొని, దానికి కింద నెయ్యి పూసుకోవాలి. ఇప్పుడు అందులోనే కాస్త మందంగా పిండిని పోసుకోవాలి. ఆ తరువాత సన్నటి మంట మీద ఆ రొట్టెను 5 నుంచి పది నిమిషాల పాటు బాగా కాలనివ్వాలి. అప్పుడే రొట్టె లోపలి భాగం కూడా బాగా కాలుతుంది. అలా రెండు వైపులా రొట్టెను కాల్చుకొని దించుకుంటే ఎంతో రుచికరమైన కొబ్బరి రొట్టె సిద్ధమైనట్లే.

# అద్భుతమైన పౌష్టికాహారం ఇదే..

## డయాబెటిస్ ఉన్నోళ్లు కూడా తినొచ్చు,జొన్న ఖిచిడి ఎలా చేయాలంటే

ఈ మధ్యకాలంలో మిల్లెట్స్ కు డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే చాలు ఇంకేం అక్కర్లేదు అని భావిస్తుండటమే దీనికి ప్రధాన కారణం. మిల్లెట్స్ లో ఒకటైన జొన్నలలో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఇతర ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. జొన్నలలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. జొన్నలు శరీరానికి చలువ చేస్తాయి. చర్మం,జుట్టు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతాయి. జొన్నలతో చేసే ఖిచిడీ ఎప్పుడైనా తిన్నారా? వాస్తవానికి జొన్న ఖిచిడి ఒక సంప్రదాయ దక్షిణ భారత వంటకం. ఇది అద్భుతమైన రుచికి పెట్టింది పేరు, ఆరోగ్యకరమైనది కూడా. బరువు తగ్గాలనుకునేవారికి ఇదోక సూపర్ ఫుడ్. ఎవ్వరైనా దీనిని తినవచ్చు. డయాబెటిస్ పేషెంట్లు కూడా హాయిగా తినగలిగే జొన్న ఖిచిడి ఎలా చేయాలో ఇక్కడ




చూడండి.

జొన్న ఖిచిడి తయారీకి కావాల్సిన పదార్థాలు జొన్న రవ్వ – 1 కప్పు పెసర పప్పు – 1/2 కప్పు నీరు – 4 కప్పులు ఉల్లిపాయ – 1 టమోటా – 1 క్యారెట్ – 1 బంగాళాదుంప – 1 పచ్చి బఠానీలు – 1/4 కప్పు పచ్చిమిర్చి – 2 అల్లం – 1 అంగుళం ఆవాలు – 1/2 టీస్పూన్ జీలకర్ర – 1/2 టీస్పూన్ కరివేపాకు – కొన్ని ఆకులు నూనె – 2 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి సరిపడా కొత్తిమీర – కొద్దిగా.


జొన్న ఖిచిడి తయారీ విధానం –ముందుగా పెసర పప్పును ఒక గిన్నెలో వేసి శుభ్రంగా కడిగి 30 నిమిషాలు నానబెట్టాలి. –జొన్న రవ్వను కూడా ఒకసారి కడిగి పక్కన పెట్టుకోవాలి. –స్టవ్ మీద ఒక కుక్కర్ పెట్టి ఆయిల్ వేడి చేసి అందులో ఆవాలు, జీలకర్ర,కరివేపాకు, చిన్నగా కట్ చేసిన పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయ చీలికలు వేసి, అల్లం తురుము వేసి వేయించాలి. –ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించిన తర్వాత ఇందులో టమోటా ముక్కలు వేసి మెత్తబడే వరకు వేయించాలి. –తర్వాత అందులో క్యారెట్ ముక్కలు, బంగాళాదుంప ముక్కలు, పచ్చి బఠానీలు వేసి 2–3 నిమిషాలు వేయించాలి. –తర్వాత అందులో నానబెట్టిన పెసర పప్పు వేసి కలపాలి. –ఇప్పుడు అందులో జొన్న రవ్వ, నీరు, ఉప్పు వేసి బాగా కలపి కుక్కర్ మూత పెట్టి 2–3 విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. –తర్వాత మూత తీసి కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేస్తే వేడి వేడి జొన్న ఖిచిడి రెడీ. –వేడి వేడి జొన్న కిచిడిని పెరుగు లేదా నచ్చిన చట్నీతో తింటే అద్భుతంగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## టాలీవుడ్ ఎవర్ గ్రీన్ కాంబో.. 27 ఏళ్ల తర్వాత ఇలా..





ఇండస్ట్రీలో కొన్ని ఎవర్ గ్రీన్ పెయిర్స్ ఉంటాయి. ఈ ఇద్దరూ జంటగా కనిపిస్తే చాలు బొమ్మ బ్లాక్ బస్టర్ అనేవారు అప్పట్లో. బిగ్ స్క్రీన్ పై తామ ఫేవరెట్ స్టార్స్ కనిపిస్తే.. సినిమా సంపూర్ణం అయ్యిందన్న ఫీలింగ్ ఉండేది. ఇప్పటికీ అలాంటి పెయిర్స్ ను సక్సెస్ ఫార్ములాగా మేకర్స్ యూజ్ చేస్తున్నారు. అలా తెలుగులో చాలానే ఉన్నాయి..అందులో ఒకటి అక్కినేని నాగార్జున టబు జంట ఒకటి. ఈ ఇద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఆఫ్ ది స్క్రీన్ లో ఫ్రెండ్ షిప్ సినిమాలకు ప్లస్ అయ్యేది. నాగ్, టబు జంట సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో ఈ ఇద్దరి మధ్య రూమార్స్ కూడా పుట్టుకొచ్చాయి. ఇప్పటికీ టబు హైదరాబాద్ వస్తే తనను కలుస్తుందని నాగ్ కూడా గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు కూడా. రూమర్స్ ఎన్ని వచ్చిన తాము పట్టించుకోమని మా మధ్య మంచి స్నేహం ఉందని నాకు పలుమార్లు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నాగార్జున తన 100వ చిత్రం మొదలు పెట్టేశారు. ఈ సినిమా రీసెంట్ గా పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయ్యింది. లాటరీ కింగ్ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అయితే నాగ్ కెరీర్ లో 100వ చిత్రం కావడంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఈ సినిమాలోనే ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ టబును సంప్రదించారని తెలుస్తోంది. ఆమె కూడా ఓకే చెప్పారని సమాచారం. దీంతో నాగ్ టబు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ఇండస్ట్రీలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇది ఫైనలైజ్ అయితే మాత్రం ఫ్యాన్స్ కు పండగే. దాదాపు 27ఏళ్ల తర్వాత ఇద్దరూ స్క్రీన్ పంచుకుంటారు. సినిమాకు కూడా ఇది హైలైట్ అవుతుందనండలో సందేహం లేదు. మరోవైపు నాగ్ రీసెంట్ గా కుబేర, కూలీ సినిమాల్లో కనిపించారు. హీరోగా కాకుండా కొత్త పంతా ట్రై చేశారు. ఈ రెండు సినిమాల్లోనూ విభిన్న పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మరి 100వ సినిమాతో ఎలాంటి మ్యాజిక్ ని క్రియేట్ చేస్తారో చూడాలి.

## ఇంతలోనే అంత మార్పా.. కళ్యాణి అప్పటి లుక్ చూశారా?



కళ్యాణి ప్రియదర్శన్.. ప్రస్తుతం ఈ హీరోయిన్ పేరే సౌత్ ఇండస్ట్రీ మొత్తం మార్మోగిపోతోంది. దానికి కారణం రీసెంట్ గా ఈ బ్యూటీ చేసిన సినిమానే.. దుల్కర్ సల్మాన్ బ్యానర్ లో వచ్చిన 'లోక చాప్టర్ 1: చంద్ర' అనే సినిమాలో తన యాక్టింగ్ తో అందర్నీ కట్టిపడేసింది కళ్యాణి ప్రియ దర్శన్. అప్పటి వరకు ఈ హీరోయిన్ ఇక సినిమాలు మానేసి ఇంట్లో కూర్చోవడం బెటర్ అని అనుకున్న వాళ్ళందరూ ఈ సినిమా చూసి వాటే టాలెంట్ అని మెచ్చుకుంటున్నారు. అయితే అలాంటి కళ్యాణి ప్రియదర్శన్ కి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ ఫోటో నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ ఫోటో చూసిన చాలా మంది జనాలు ఇదేంటి ఇది కళ్యాణి ప్రియదర్శన్ నేనా.. ఇలా ఉందేంటి.. అనే షాకింగ్ రియాక్షన్లు ఇస్తున్నారు. మరి ఇంతకీ ఆ ఫోటో వెనుక ఉన్న మ్యాటర్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.తాజాగా కళ్యాణి ప్రియదర్శన్ కి సంబంధించిన ఒక ఫోటో ఎక్స్ ఖాతాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో అంతకుముందు ఆ తర్వాత అన్నట్లుగా కళ్యాణి ప్రియదర్శన్ కి సంబం ధించి రెండు ఫోటోలు ఉన్నాయి. ఒక ఫోటోలో చాలా చబ్బీగా ఉన్న ప్రియదర్శన్ మరో ఫోటోలో సన్నబడి హాట్ లుక్ లో ఉన్న కళ్యాణి ప్రియదర్శిన్ ఫొటోస్ ఉన్నాయి. అలా రెండు ఫొటోస్ ను పక్క పక్కనే చూసిన చాలా మంది జనాలు ఇదేంటి అసలు కళ్యాణి ప్రియదర్శన్ ఇండస్ట్రీలోకి రాకముందు ఇలా ఉండేదా..? వాటే ట్రాన్స్ఫర్మేషన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు ఈ రేంజ్ ట్రాన్స్ఫర్మేషన్ ఎవ్వరు ఊహించలేరబ్బా అంటూ కామెంట్ల మోత మోగిస్తున్నారు. అయితే ఇలాంటి ఫొటోస్ సెలబ్రిటీలకు సంబంధించి చాలానే వైరల్ అవుతూ ఉంటాయి. సినిమాల్లోకి రాకముందు ఎంతో చబ్బీగా ఉంటారు. కానీ ఒక్కసారి సినిమా రంగంలోకి ఎంట్రీ ఇస్తే వారి బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మొత్తం మార్చేసుకుంటారు. సినిమాలకు తగ్గట్టుగా కొన్ని సర్జరీలు చేయించుకుంటూ డైట్ మెయింటైన్ చేస్తూ సన్నబడిపోయి చాలా అందంగా తయారవుతూ ఉంటారు. అలా తవ్వకాల్లో బయటపడిన పురాతన వస్తువులాగా కొత్తలోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ కి సంబంధించిన ఒక పాత ఫోటో వైరల్ అవ్వడంతో ఈ ఫోటోని తెగ వైరల్ చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్.

## చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న సిమ్రాన్ చౌదరి!



కాస్త సమయం దొరికితే చాలు సోషల్ మీడియాలో అలా వాలిపోతూ తమ అందమైన ఫోటోలతో అభిమానులకు మంచి అందాల విందు వడ్డిస్తున్నారు గ్లామర్ బ్యూటీస్. ఒక్కొక్కసారి చీరకట్టులో చాలా సాంప్రదాయంగా కనిపించే వీరు.. మరొకసారి చిట్టిపొట్టి దుస్తులు వేస్తూ గ్లామర్ తో ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది సినిమాలలో అవకాశాల కోసం ఇలా పాపులారిటీ దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. సోషల్ మీడియాలో ఎవరికైతే ఎక్కువ ఫాలోవర్స్ ఉంటారో వారికే దర్శక నిర్మాతలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఇటీవల టాలీవుడ్ స్టార్ హీరో, యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అందుకే ఇప్పుడు చాలామంది సెలబ్రిటీలు ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారా అనే అభిప్రాయాలు కూడా నెటిజన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అలా ఎప్పుడూ తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే సిమ్రాన్ చౌదరి కూడా మరొకసారి ఆడియన్స్ ను అలరించడానికి వచ్చేసింది. తాజాగా చీరకట్టులో కనిపించి అబ్బురపరిచింది. వైట్ కలర్ బ్లౌజ్.. ఆపోజిట్ బ్లూ కలర్ సారీ ధరించిన ఈమె వర్షాకాలపు అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలను షేర్ చేసింది. ప్రకృతి మధ్య లేడిలా ఫోటోలకు ఫోజులిచ్చింది. నడుము వయ్యారాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తెలంగాణ, హైదరాబాదులో పుట్టి పెరిగిన సిమ్రాన్ చౌదరి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. హైదరాబాదులోనే సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి డిగ్రీ పట్టా అందుకున్న ఈమె.. మోడల్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అయితే 2014లోనే తెలుగు చిత్రం 'హమ్ తుమ్' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తొలిసారి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ ను సొంతం చేసుకుంది. అలాగే మిస్ టాలెంటెడ్ టాలీవుడ్, మిస్ హైదరాబాద్ టైటిల్స్ ని కూడా సొంతం చేసుకుంది. 2018లో వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' అనే సినిమాతో వెలుగులోకి వచ్చిన ఈమె.. 2020లో బాంబాత్ అనే సినిమాలో మాయా పాత్ర పోషించింది. అలా తనిఖీ, పాగల్, ఆ ఒక్కటి అడక్కు అంటూ పలు చిత్రాలు చేసింది సిమ్రాన్ చౌదరి. చివరిగా అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించిన 'లవ్ మీ' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది ఈ సినిమా గత ఏడాది 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## కిరణ్ అబ్బవరం 'కే- ర్యాంప్'.. ఎంత వసూలు చేయాలంటే?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు కే-ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. క సినిమాతో రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అబ్బవరం.. ఒక్కసారిగా యమా క్రేజ్ సొంతం చేసుకున్నారు. క కలిసొచ్చిందనే ఉద్దేశంతో ఆ పదం ఇప్పుడు కే- ర్యాంప్ టైటిల్ లో పెట్టినట్లు ఉన్నారు.జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ త్వరలో రిలీజ్ కానుంది.దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. అందుకు తగ్గట్లే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు సంబంధించి థియేట్రికల్ బిజినెస్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర (6 ప్రాంతాలు)- రూ.3 కోట్లు సీడెడ్ - రూ.1.25 కోట్లు నైజాం - రూ.2 కోట్లు రెస్టాఫ్ ఇండియా - రూ.45 లక్షలు మొత్తం- రూ.6.75 లక్షలు అయితే కే- ర్యాంప్ థియేట్రికల్ బిజినెస్ అలా జరగ్గా.. బాక్సాఫీస్ వద్ద హిట్ స్టేటస్ సాధించాలంటే సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.8 కోట్ల షేర్ వసూలు చేయాలట. అది చిన్న నంబర్ అనే చెప్పాలి. కిరణ్ అబ్బవరానికి ఇప్పుడు మంచి క్రేజ్ ఉంది. సినిమాకు కనుక పాజిటివ్ టాక్ వస్తే.. రూ.8 కోట్లు వసూలు చేసి క్లీన్ హిట్ గా నిలవనుంది. కాగా.. మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ అయింది. అనౌన్స్మెంట్ నుంచే పాజిటివ్ హైప్ ఏర్పడింది. మేకర్స్ దాన్ని మంచిగా కాపాడుకుంటూ వస్తున్నారు. వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. క్రేజీ పోస్టర్స్ ను రిలీజ్ చేస్తున్నారు. అదిరిపోయే సాంగ్స్ ను ఒక్కొక్కటిగా తీసుకొస్తున్నారు. మ్యూజిక్ లవర్స్ ను తెగ మెప్పిస్తున్నారు. ఇప్పటికే టీజర్ తో అలరించగా.. మరికొద్ది రోజుల్లో ట్రైలర్ ను రిలీజ్ చేయనున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com